# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 16 సెప్టెంబరు, 2026 | పేజీలు : 08



## ఇంజనీర్ల సేవలు
# దేశ అభివృద్ధికి కీలకం

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళులు

**ప్రజాపక్షం/హనుమకొండ :** ఇంజనీర్ల సేవలు దేశ అభివృద్ధిలో అత్యంత కీలకమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన మౌలిక వసతుల కల్పనలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా తరువాయి 2లో...

# అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

**ప్రజాపక్షం / తొర్రూరు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులైన వారందరికి అందేలా చూడాలని అధికారులను పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశించారు. తొర్రూరు మండలానికి సంబంధించిన పలు శాఖల అధికారులతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులతో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని గ్రామాల వారిగా అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు వంటి అంశాలపై తరువాయి 2లో...






# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, జిల్లాలో ఇళ్ల గ్రౌండింగ్, నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని భూపాలపల్లి గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి గృహ నిర్మాణ శాఖ, ఎంపీడీఓలు, మున్సిపల్ అధికారులతో ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో గ్రౌండింగ్ నుంచి నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రతి దశను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాను గృహ నిర్మాణంలో ఆదర్శంగా నిలపాలంటే మంజూరైన ఇళ్లను వేగంగా గ్రౌండింగ్ చేసి, నిర్మాణాలను పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల ఇళ్లు ఏయే దశల్లో ఉన్నాయో మండలాల వారీగా సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విచారణ, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపిడివోలను, మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి వివక్షకు తావులేకుండా పేదరికమే ప్రామాణికంగా అర్హులను గుర్తించాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి వ్యత్యాసం చూపించవద్దని అధికారులకు సూచించారు. రెండు పడక గదుల ఇళ్ల కాలనీల్లో విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు తదితర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, బిల్లుల చెల్లింపులో ముందుండాలని ఆదేశించారు. నిర్మాణ పనులకు తరువాయి 2లో...

# పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



# ఐలమ్మను మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నినాదాలకే పరిమితమైందని పోరాటాల ద్వారానే ప్రభుత్వం మెడలు వంచాలని ఐద్వా జాతీయ కార్యదర్శి కనిక గోష్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని వీరవనితుల స్ఫూర్తి యాత్ర మంగళవారం మండల కేంద్రంలో ప్రారంభించారు. వీరనారి ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బీజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై అత్యాచారాలు, దాడులు అణచివేత పెరిగాయని, నాటి నైజాంకు నేటి బీజేపి ప్రభుత్వానికి తేడా ఏం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు మల్లు లక్ష్మి, పుణ్యవతి, అరుణ, జ్యోతి, టి.జ్యోతి, సరళ, ఆశలత, రత్నమాల, షబానా, భారతి, హైమావతి, అహల్య, భవాని, సంపూర్ణ, వెన్నెల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన ఎం.బీ నమోదులను ఎప్పటికప్పుడు పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. బిల్లుల చెల్లింపులో భూపాలపల్లి జిల్లా ముందువరుసలో ఉండేలా అధికారులు పనిచేయాలని సూచించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ గృహ పథకాల ప్రయోజనం అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇళ్ళ నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి వేగవంతం చేయాలని ఆదేశించారు. కాటారం డివిజన్ పరిధిలో పురోగతి చాలా తక్కువగా ఉందని, వేగం పెంచాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అన్ని మండలాల ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనులు ఎక్కడా ఆలస్యం కాకుండా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. తొర్రూరు మండలాన్ని అభివృద్ధిలో మరింత ముదుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత



ఎంపీ కడియం కావ్య

ప్రజాపక్షం/జనగామ: జిల్లా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్‌పర్సన్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, పురోగతిపై జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశ) కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోం, దిశ కమిటి సభ్యురాలు మాధవి, సభ్యులు శ్రీను, వెంకటేష్ నాయక్, మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి, ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఇంజనీర్ల సేవలు దేశ అభివృద్ధికి కీలకం

(మొదటిపేజీ తరువాయి)

హనుమకొండ జిల్లా ప్రజాప్రతినిధుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి భారతదేశ ప్రఖ్యాత ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళలు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశ నిర్మాణంలో అందించిన సేవలు, ఇంజనీరింగ్ రంగానికి చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇ.వి శ్రీనివాస్ రావు మరియు స్థానిక ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కులకు భరోసా కెసిఆర్‌దే!

ములుగు నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి



ప్రజాపక్షం/ములుగు : గిరిజనుల అభ్యున్నతికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన కృషి చారిత్రాత్మకమని ములుగు నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుండి 10 శాతానికి పెంచుతూ కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గిరిజన సమాజానికి ఎంతో మేలు చేసిందన్నారు. తండాలు, గూడేలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు స్వయం పాలనకు అవకాశం కల్పించిన ఘనత కూడా బిఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. దీనివలన గిరిజనులకు రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యం పెరిగిందన్నారు. ములుగు నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్య, రహదారులు, సంక్షేమ కార్యక్రమాలకు కెసిఆర్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజనులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పక్కన పెడుతోందని నాగజ్యోతి ఆరోపించారు. గిరిజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యలను విస్మరిస్తోందని విమర్శించారు. సెప్టెంబర్ 17న ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, లంబాడీ తండా, ఆదివాసీ గూడెంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించనున్నట్లు నాగజ్యోతి తెలిపారు. కార్యక్రమాల్లో మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవింద్ నాయక్, మేడారం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్లు కాక లింగయ్య, రేగ నర్సయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోరం సంతోష్, గుంజేడు ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ వాసం వెంకన్న, బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు, మాజీ ఎంపిపిలు, మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, మాజీ సర్పంచ్‌లు, సర్పంచ్‌లు, ఎస్టి సెల్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మంటపాల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలి

సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్



ప్రజాపక్షం/మరిపెడ : మరిపెడ మున్సిపాలిటి పరిధిలో ప్రజలు ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహాల వద్ద మున్సిపల్ అధికారులు పారిశుధ్య పనులు చేపట్టాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ కోరారు. మంగళవారం ఆయన ఎస్‌బిఐ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆయన సందర్శించి గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకుంటారని, కనుక వినాయక మండపాల వద్ద అపరిశుభ్రత వాతవరణం ఏర్పడకుండా మున్సిపల్ అధికారులు దోమల మందు పిచికారి చేయాలని, లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయించాలని, మండపాల వద్ద చెత్త చెదారం చేరకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించే విధంగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, రహిమోద్దీన్, హుస్సేన్, నర్సిరెడ్డి, జగన్ రెడ్డి, కృష్ణ, వెంకన్న, యాకయ్య, ధనుష్, రాజు, చింటు, సాయి, సోహేల్, అష్రాఫ్, సత్యం, ప్రభాకర్, రాజేష్, ఐలయ్య, సుధాకర్, రామయ్య, అజయ్ అయ్యగారు, తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా హనుమకొండ న్యూరాయపురలోని 78వ పోలింగ్ కేంద్రంలో నో మ్యాపింగ్, అనామాలీస్ జాబితాలోని ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన విచారణ కేంద్రంలో కొనసాగుతున్న విచారణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అనామాలీస్, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలు, నోటీసుల జారీ, ఇప్పటి వరకు ఎంతమంది ఓటర్లు ధ్రువ పత్రాలు సమర్పించారు, ఎన్ని విచారణ చేశారు, ఇంకా ఎన్ని చేయాల్సి ఉందనే వివరాలను ఏఈఆర్వోలు, బీఎల్వోలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ ఏఈఆర్వో, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఏఈఆర్వో నాగరాజు, బీఎల్వో సూపర్వైజర్ కవిత, బీఎల్వోలు పాల్గొన్నారు.



## రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/భూపాలపల్లి : రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల తిరుపతి మాట్లాడుతూ, రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా రైస్ మిల్లర్లు సమ్మె చేస్తున్న సందర్భంగా మిల్లులకు మినిమం కరెంటు చార్జి పడకుండా ధర్నాలో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేయాలని కోరుతూ ఎస్‌ఈకి కూడా వినతిపత్రం ఇచ్చినట్లు జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల తిరుపతి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి యాసాని సంతోష్, కోశాధికారి కాసిని రవీందర్ రెడ్డి, సలహాదారు పోరండ్ల వేణు, సభ్యులు రఘుపతిరెడ్డి, రవీందర్ రెడ్డి, కాటారం వెంకటేష్, చరణ్, భార్గవ్, రహీముద్దీన్, శ్రీధర్, ప్రభాకర్, కుమారస్వామి, దేవేందర్ పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్‌పై చెత్త తొలగింపుపై నిర్లక్ష్యం

ఊడ్చి పక్కన పడేశారు..

మరల మొలిచిన పిచ్చి మొక్కలు!



ప్రజాపక్షం/నెక్కొండ : నెక్కొండ మండల కేంద్రంలోని ఫ్లైఓవర్‌పై పారిశుధ్య నిర్వహణ తూతూ మంత్రంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫ్లైఓవర్‌పై పేరుకుపోయిన చెత్త, మట్టిని గ్రామ పంచాయతీ సిబ్బంది ఊడ్చి రహదారి పక్కకు చేర్చి వదిలేయడంతో సమస్య మరల మొదటికి వచ్చింది. తొలగించాల్సిన మట్టి, చెత్త అక్కడే పేరుకపోవడంతో ప్రస్తుతం వాటిపై పిచ్చిమొక్కలు మొలిచాయి. ఫ్లైఓవర్‌పై రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు కలిగేలా పరిస్థితి ఉన్నా సిబ్బంది పట్టించుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య పనులు చేపట్టిన తర్వాత చెత్త, మట్టిని పూర్తిగా తొలగించాల్సి ఉండగా, ఊడ్చి ఒక చోట చేర్చి వదిలేయడం వలన పంచాయతీ సిబ్బంది పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారులు, సర్పంచ్ పాలకవర్గ సభ్యులు, పలుమార్లు సూచనలు చేసినా క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం కొనసాగుతుండడంతో, పాలకవర్గానికి సర్పంచ్‌కు అధికారులకే చెడ్డపేరు వస్తోందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా పాలకవర్గ సభ్యులు, సర్పంచ్, సంబంధిత అధికారులు ఫ్లైఓవర్‌ను పరిశీలించి పేరుకుపోయిన మట్టి, చెత్తను పూర్తిగా తొలగించడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న




ప్రజాపక్షం/రఘునాథపల్లి : సెప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గబ్బెట గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా చేపట్టిన కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న పాల్గొని అమర వీరుల స్థూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలు చేర్చి, ఆ పోరాటంలో కీలక పాత్ర పోషించిన కమ్యూనిస్టుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీన్ని గుర్తించి సెప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాస్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కావటి యాదగిరి, సిపిఐ పార్టీ మండల నాయకులు కందుకూరి మల్లేష్, మోటే శ్రీశైలం, మడి కంటి సోమన్న, జెనిగల అంజయ్య, దామెర అబ్బయ్య, గుండ్ల మురళి, వెంకటయ్య, సోమయ్య, గందే వెంకటేశ్వర్లు, సుధాకర్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఏ తెలుగు కోర్సు అడ్మిషన్ల గడువు పొడిగింపు

ప్రజాపక్షం/వరంగల్‌టౌన్ : వరంగల్ హంటర్ రోడ్ లోని నుసరవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో 2026–2027 విద్యా సంవత్సరానికి ఎంఏ తెలుగు రెగ్యులర్ కోర్సు లో ప్రవేశానికి గాను ఈ నెల 21 వరకు గడువు పొడిగించినట్లు జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులు, మూడు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర కోసం 9989 139136, 9989417299 సెల్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు.

## మట్టి విగ్రహాన్ని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం



ప్రజాపక్షం/వెంకటాపూర్ : మండలంలోని లక్ష్మీ దేవిపేట గ్రామ పంచాయతీలో ఆవరణలో వినాయక చవితి వేడుకల్లో పాల్గొని గణనాథుడికి గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాలను తొలగించి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని గణనాథుడిని ప్రార్థించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ తిరుపతి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజవేని రమేష్, మాజీ సర్పంచ్ గాజర్ల సరోజన, చిర్ర వీరస్వామి వార్డు సభ్యులు తో పాటు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమకొండలో తప్పిన పెను ప్రమాదం



ప్రజాపక్షం/హనుమకొండ: హనుమకొండ పబ్లిక్ గార్డెన్ మూలమలుపు వద్ద పెను ప్రమాదం తప్పింది. సిరిసిల్ల డిపోకు చెందిన టీఎస్ 23 టి 8923 ఎక్స్‌ప్రెస్ బస్సు హనుమకొండ వైపు వస్తుండగా అతి వేగంగా మలుపు తిరిగిన సమయంలో విద్యుత్ వైర్లు చుట్టుకోవడంతో సమీపంలోని భారీ వృక్షం నేలకొరిగింది. వృక్షం కూలడంతో అక్కడ పార్క్ చేసి ఉన్న రెండు ఆటోలు, రెండు ద్విచక్ర వాహనాలు నుజ్జు నుజ్జయ్యాయి. బస్సు అతివేగంగా నడపడం, డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం చోటుచేసుకుందని బస్సులోని ప్రయాణికులు ఆ పరిస్థితి నెలకొంది.సమాచారం వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. బస్సుపై పడిన చెట్లను తొలగించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు వివరాలు సేకరించారు

## గురుకుల సంక్షేమ పాఠశాల(బాలికల)లోఉచిత కంటి శిబిరం



ప్రజాపక్షం/హసన్‌పర్తి: జాతీయ అంధత్వ నివారణ,రాష్ట్రీయ బాలస్వస్థఆధ్వర్యంలోహసన్ పర్తిమండల కేంద్రంలో నీడేవన్న పేట,హసన్ పర్తి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల(బాలికల)లోనిర్వహించినఉచితకంటి చూపు పరీక్షశిభిరాన్ని మంగళవారం హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 9నెలలనుంచి5సంవత్సరాలలోపు పిల్లలకు విటమిన్ ఏ సొల్యూషన్ గవర్నమెంట్ ద్వారా పంపిణీఅవుతుందనితెలిపారు.. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థిని, విద్యార్థులను ఆరవ తరగతి నుంచి పదవ తరగతి పిల్లలను తప్పకుండా చూడాలనిఅన్నారు. సోషల్ మీడియాకు పిల్లలుదూరంగాఉండాలని, మొబైల్ ఫోన్స్, లాప్టాప్స్‌కు పిల్లలను దూరంగా ఉండేలాచూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తో డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ఎన్ సీ డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మురళి, హసన్ పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రామ్ భార్గవ్, డిసిఓ కే. అనిత, స్కూల్ ప్రిన్సిపల్ జ్యోస్న,ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు డాక్టర్ కుమారస్వామి,డాక్టర్ దివ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాధవ రెడ్డి, డిపిఎం ఓ దేవి సింగ్, డిప్యూటీ డి ఎంహెచ్ఓ హసన్ పర్తి అప్తాల్మిక్ ఆఫీసర్ ప్రతాపగిరి ప్రసాద్, పి హెచ్ సి వంగర అప్తాల్మిక్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ లచ్చు, అసిస్టెంట్ నాగయ్య, హసన్ పర్తి ప్రాథమిక కేంద్రం సిబ్బంది స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మడిపల్లి రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ



ప్రజాపక్షం/హసన్‌పర్తి: నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పథకం కింద జయగిరి, లక్నవరం, మడిపల్లి రెవెన్యూ గ్రామాలకు చెందిన 125 మంది రైతులకు మండల వ్యవసాయ అధికారి అడ్లూరి అనురాధ ఆధ్వర్యంలో మంగళవారం మడిపల్లి రైతు వేదికలోప్రకృతి వ్యవసాయంపై రైతులకుశిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాధాన్యత,అవసరం ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, స్థానికంగా లభించే సహజ వనరులను ఉపయోగించుకోవడం ద్వారా తక్కువ ఖర్చుతో స్థిరమైన వ్యవసాయం చేపట్టవచ్చని తెలిపారు.ఎడిఏ ఆదిరెడ్డి రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో 15 సంవత్సరాల అనుభవం కలిగిన రిసోర్స్ పర్సన్ హుస్సేన్ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, సేంద్రీయ ఎరువులు సహజపురుగు మందులత యారీ, వినియోగ విధానాలపై శిక్షణ అందించారు. ఆయన స్వయంగా తయారు చేసిన నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, పంచగవ్య, వావిలాకు కషాయం, అగ్నాస్త్రం, వేస్ట్ డీకంపోజర్, దశపర్ణి కషాయం తదితరాల తయారీ విధానం, వినియోగం ప్రయోజనాలను ప్రదర్శించి వివరించారు. అనంతరం ఎన్ ఎం ఎన్ ఎఫ్ పథకం కింద ఎంపికైన 125 మంది రైతులకు కిట్లను జిల్లా వ్యవసాయ అధికారి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర ఎడిఏ ఆదిరెడ్డి , ఏఈఓ సుమన్, మడిపల్లి గ్రామ సర్పంచ్ రంజిత్, జయగిరి సి ఆర్ పి రమ్య, మడిపల్లి సి ఆర్ పి రవళితో పాటు జయగిరి, లక్నవరం, మడిపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఘనంగా ఇంజనీర్స్‌డే



ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ లో భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డే వేడుకలు సెప్టెంబర్ 15న ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ సర్కిల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ డి.రాజీవ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంజినీరింగ్ విద్యార్థులు క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యం, కష్టపడి పని చేసే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా యూపీఎస్సీ, టీజీపీఎస్సీ, జెన్ కో, ఎన్పీడీసీఎల్ వంటి ప్రభుత్వ రంగ ఉద్యోగాల్లో ఉన్నత అవకాశాలను లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. సర్ ఎం. విశ్వేశ్వరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో ఇంజినీర్లు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. బిక్షాలు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభ్యసించి, సమాజానికి ఉపయోగపడే విధంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈఈఈ విభాగం ఇన్‌చార్జి వెంకటేష్ తూర్పాటి ప్రతినిధులుగా ఎదగాలని ఆకాంక్షించారు. స్వయం విశ్వాసంతో ముందుకు సాగుతూ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది సాహితి, నాన్‌టీచింగ్ సిబ్బంది సూపరింటెండెంట్ వీరునాయక్, చాగంటి శ్రీనివాస్, తాజ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు పునరంకితం కావాలి

### సిపిఎం బైక్ ర్యాలీ ముగింపు సభలో జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి



ప్రజాపక్షం/హనుమకొండ : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏకశిలా పార్క్‌లోని టాను నాయక్ విగ్రహం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ కాళోజీ సెంటర్, అంబేద్కర్ సెంటర్, చౌరస్తా మీదుగా వేయి స్తంభాల దేవాలయం వరకు కొనసాగింది.ర్యాలీ ప్రారంభానికి ముందు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు టాను నాయక్ విగ్రహానికి సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు.ర్యాలీ ముగింపు సందర్భంగా వేయి స్తంభాల దేవాలయం వద్ద జరిగిన సభలో జి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించామని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సాయుధ పోరాటాన్ని స్మరించుకుంటూ అమరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశ చరిత్రలో ఒక కీలక ఘట్టమని అన్నారు. హిందూ, ముస్లిం, లౌకిక, ప్రజాస్వామ్యవాదులంతా ఐక్యంగా ముందుకు వచ్చి ప్రజా సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, బొట్ల చక్రపాణి, టి. ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, మంద సంపత్, కె. లింగయ్య, వేల్పు రజిత జిల్లా నాయకులు జి. రాములు, ఒరుగంటి సాంబయ్య, గాదె రమేష్, మంద మల్లేశం, ఎం. శ్రీకాంత్, రాజు, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 ప్రాధాన్యతను ప్రపంచానికి చాటుదాం



ప్రజాపక్షం/పరకాల : సెప్టెంబర్ 17 ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పి తెలంగాణ గౌరవాన్ని పెంచుకుందామని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ కాళీ ప్రసాద్ కలిసి మాట్లాడారు. తెలంగాణకు స్వాతంత్రం 1947 ఆగస్టులో రాలేదని 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, బిజెపి ప్రధాన కార్యదర్శి పార్టీ జయంతి లాల్, పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్, బెజ్జంకి పూర్ణ చారితో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో 21 నుండి వారాంతపు సంత ప్రారంభం



ప్రజాపక్షం/వెంకటాపూర్ : మండల కేంద్రం లో ని గ్రామ పంచాయతీ దగ్గర లో ప్రతి సోమవారం కూరగాయల వారాంతపు సంత జరుగుతుందని గ్రామ సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ అన్నారు.మండల పరిధి లోని రైతులు, వ్యాపారులు, కూరగాయలు,పండ్లు, బట్టలు తీసుకు వచ్చి క్రయ ,వి క్రయాలను చేసుకోవచ్చని సూచించారు. అనంతరం సర్పంచ్ సుగుణ వారాంతపు సంత అంగడి కరపత్రాలను గ్రామస్తుల అందరి తో కలిసి ఆవిష్కరించి, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అన్నవేన రాజు,జిల్లా కాంగ్రెస్ నాయకులు మిలుకురి ఐలయ్య,నాయకులు చెన్నోజు శ్రీను,జంగిలి రవి,గ్రామ కమిటీ అధ్యక్షుడు యస్ కె జాకీర్ ,బి.ఆర్ యస్ నాయకులు పోశాల విరమల్లు,గ్రామస్తులు గంగుల రాజుకుమార్ ,లాగల రాజు ,మాదాసు అజయ్ ,మొగిలి ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తికి భద్రత తోడైతేనే పండుగకు పరిపూర్ణత



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన వేళ గణేష్ మండపాలు విద్యుత్ దీపాల వెలుగులు, నిత్యం వెలిగే అఖండ దీపాలతో భక్తిశ్రద్ధలతో కళకళలాడుతున్నాయని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. భక్తి, ఉత్సాహంతో పాటు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఉత్సవాలు సురక్షితంగా, సంతోషంగా సాగుతాయని ఆయన పేర్కొన్నారు. వినాయక ఉత్సవాలు భక్తి, ఐక్యత, సేవా భావానికి ప్రతీకలుగా నిలవాలని, ఒక చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీయకుండా ప్రతి నిర్వాహకుడు బాధ్యతగా వ్యవహరించాలని నిమ్మల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. "భక్తితో గణపతిని ఆరాధిద్దాం బాధ్యతతో ఉత్సవాలను నిర్వహిద్దాం అందరి భద్రతను కాపాడుదాం" అని ఆయన పిలుపునిచ్చారు.

## సాఫ్ట్‌బాల్‌లో జూకల్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాపక్షం/చిట్యాల: మంచిర్యాలలో ఈ నెల 12, 13 తేదీల్లో నిర్వహించిన 11వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో జడ్పీహెచ్ఎస్ జూకల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన నూనెటి సిద్దార్థ, బుస నాగచైతన్యలు జిల్లా జట్టు తరుపున రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ, రూపశ్రీ, రఫీ రవీందర్, యోగానంద, భాస్కర్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సిఐని కలిసిన నాయకులు



**ప్రజాపక్షం/చిట్యాల:** ఇటీవల బదిలీపై చిట్యాల మండల కేంద్రానికి వచ్చిన నూతన సిఐ వై.సతీష్‌ను ధర్మ సమాజ్ పార్టీ, మాదిగ జాగృతి సంఘం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఐ వై సతీష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు పుల్లా అశోక్, డిఎస్‌పి మండల అధ్యక్షుడు పర్లపల్లి కుమార్, మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ పర్లపల్లి వంశీ, ఎంఎస్‌జే మండల అధ్యక్షుడు నద్దునూరి రాజ్‌కుమార్, శనిగరపు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికాకంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/గూడూరు:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17 న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపి నాయకలు డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో బీజేపి మండల అధ్యక్షుడు రసమల్ల వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు రాంబాబునాయక్ మాజీ మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేశ్ యాదవ్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ గూడూరు మండల తహసీల్దార్ నాగభవానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెరుగు మల్లయ్య సడాల నాగరాజు శ్రీనువాస్ రమేష్ శాంతమ్మ హరిదాసు పాల్గొన్నారు.

## ఇంజనీర్లకు విశ్వేశ్వరయ్య ఆదర్శం



**ప్రజాపక్షం/చిట్యాల:** ఇంజనీర్లకు విశ్వేశ్వరయ్య ఆదర్శమని కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ అన్నారు. భారతరత్న అవార్డు గ్రహీత, ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఇంజనీర్స్ డే వేడుకలను చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కొలువుదీరిన గణనాథులు




**ప్రజాపక్షం/గూడూరు:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గూడూరు మండలంలోని 41 గ్రామ పంచాయతీల పరిధిలో వాడవాడలా గణనాథులు కొలువుదీరారు. సోమవారం ఆయా గ్రామాలు ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయక విగ్రహాలను పత్రిష్ఠించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో మండల వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని యువజన సంఘూలు ఉత్సవ కమిటీలు మండపాలను ఆకర్షణీయంగా అలంకరించారు.గణనాథుని విగ్రహాలను వివిధ రూపాల్లో ఏర్పాటు చేసి భక్తులను ఆకట్టుకునేలా మండపాలను తీర్చిదిద్దారు. తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజు ప్రత్యేక పూజలు అభిషేకాలు హారతులు ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఉత్సవ కమిటిలు ఏర్పాట్లు చేశారు.గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథుని విగ్రహాన్ని ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహించారు.

**ప్రజాపక్షం/తొర్రూరు:** విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డిల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో మట్టి గణపతిని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరాజేందర్‌రెడ్డి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కృపతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర సెక్రటరీగా క్రరీ నాగేంద్ర బాబు

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన యువ నాయకుడు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ పటేల్ సన్నిహితుడు ములుగు జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ క్రరీ నాగేంద్ర బాబుని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోష ల్ మీడియా చైర్మన్ పట్టెం నవీన్ జిల్లా మీడియా కో ఆర్డినేటర్ గా ఉన్నా



నాగేంద్ర బాబుని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా సెక్రటరీగా నియమించి నియామక పత్రాలు అందజేశారు. ఈ పదోన్నతి కల్పించి రాష్ట్ర బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్, పట్టెం నవీన్ కు క్రరీ నాగేంద్రబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పుట్ట మధు అసత్య ప్రచారాలు మానుకోవాలి

### కాంగ్రెస్ నేతల ఘాటు హెచ్చరిక

**ప్రజాపక్షం/కాటారం :** దుద్దిళ్ల శ్రీపాదరావు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబుపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేస్తున్న నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలను తక్షణమే మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తూ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజక వర్గానికి సమగ్ర అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని పేర్కొన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, రవాణా, సాగు నీరు తదితర రంగాల్లో అభివృద్ధికి శ్రీపాదరావు వేసిన పునాదులను శ్రీధర్‌బాబు మరింతగా ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి శ్రీధర్ బాబుపై విమర్శలు చేస్తున్నారని శ్రీధర్ బాబుతో ఉంటూ



రాజకీయంగా ఎదిగి వారిపైనే విమర్శలు చేయడం రాజకీయ కృతజ్ఞతలకు నిదర్శనమని ఎద్దేవా చేసారు. ప్రజలకు అభివృద్ధి చేయడానికి ముందుకు రావాలి కాని వ్యక్తిగత విమర్శలతో రాజకీయంగా ఎదగలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, కార్యదర్శి అంగజాల అశోక్, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, ప్రచార కమిటీ చైర్మెన్ కుంభం రమేష్ రెడ్డి, చిదనపల్లి సర్పంచ్ బాల్నె జగదీశ్వర రెడ్డి, ఏఎంసి పిలమార రమేష్, కడారి విక్రం, కొట్టె శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### ఉపాధ్యాయులే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తారు



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించడంతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విశేష కృషి చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను ఈసందర్భంగా ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమానికి గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ గూడూరు ఎస్‌టీవో మహ్మద్ రఫిక్ ఎంఈవో సుజాత ముఖ్య అతిథులుగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా మహ్మద్ రఫిక్ మాట్లాడుతూ సమాజ నిర్మిణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ద్వారా మిగిలిన ఉపాధ్యాయుల్లోనూ మరింత స్ఫూర్తి కలుగుతుందని అన్నారు.
సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ఒక విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగడంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. కార్యక్రమం గూడూరు ఎంపిడివో కార్యాలయంలో ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది. ఈకర్యక్రమంలో గూడూరు మండల ఎంఈవో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి సాంకేతిక శిక్షణ



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తుందని అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఝాన్సీ లక్ష్మీ బాయి మండల సమాఖ్య కార్యాలయంలో ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 50 మంది మహిళలకు ప్రశంసా పత్రాలతో పాటు కుట్టు మిషన్లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా జిల్లా గ్రందాలయ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం గోవింద్ చౌర,ఏపిఎం రాజన్న,సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్, పిఏసిఎస్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్,మాజీ ఎంపిపి రాణీ బాయి, సిసి, వివోలు, పాల్గొన్నారు.

## సంపద దోచుకోవడానికి ఉన్న ఆరాటం అభివృద్ధిపై లేదు



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతం మంగపేట మండలం నుండి ఏటూరు నాగారం వెళ్లే ప్రధాన రహదారి మొత్తం గుంతల మయంగా మారిన పట్టించుకోని ప్రభుత్వం సంబంధిత అధికారులు ఈ ఏజెన్సీ ప్రాంతంలోని వనర్లు ఖనిజ సంపాద దొసుకోవడానికి మాత్రం ఆరాటం పడ్డప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్కపై ఉన్నది కాబట్టి గర్భిణీ స్త్రీలు హాస్పిటల్ కు వెళ్లాలన్న ఏదేన ఎమర్జెన్సీ అయిన మార్గం మధ్యలోనే ప్రాణాలు పోయే పరిస్థితి ఉన్నదని మంగపేట ఏటూరు నాగారం ఈ రెండు మండలాల ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంగపేట నుండి ఏటూరు నాగారం వెళ్లే ప్రధాన రహదారి పై రోడ్లు పోయాలని మంగపేట మండల ఆదివాసి ప్రజా సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు పొలేపొయిన ఆదినారాయణ, జేఏసీ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు ప్రభుత్వ అధికారులను కోరారు.

## దామరవంచకు ఇక మెరుగైన విద్యుత్ సరఫరా



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ 33/ 11 కేవీ సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (పిటిఆర్)11 కేవీ టౌన్ ఫీడర్‌లను సాంకేతికంగా ఛార్జ చేసి పునరుద్ధరించారు. అలాగే దామరవంచ నుంచి బొద్దుగొండ సబ్‌స్టేషన్ వరకు 33 కేవీ లింక్ లైన్‌ను ఛార్జ్ చేశారు.దీంతో దామరవంచ గ్రామానికి విద్యుత్ సరఫరా మరింత నాణ్యంగా విశ్వసనీయంగా అందే అవకాశం ఉంది.ఈకార్యక్రమంలో మహబూబాబాద్ ఎస్ఈ దర్శన్‌కుమార్ సర్పంచ్ సనుప సుజాత సుదర్శన్ ఉపసర్పంచ్ ఉపేందర్‌తో పాటు డిఈ/ఎంఆర్‌టి సునీత ఎడిఈలు ఎఈలు లైన్ ఇన్‌స్పెక్టర్ నర్సయ్య ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలోని రాపెల్లి కోట గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకుడు పంచిక వెంకటస్వామి కుమారుడు పంచిక విష్ణు అపెండిక్స్ శస్త్ర చికిత్స చేయించుకుని ఆరోగ్యంగా ఇంటికి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ నాయకులు మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపుతో కలిసి పలువురు నాయకులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా విష్ణుతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకన్నారు.అనంతరం శ్రీపతి బాపు మాట్లాడుతూ విష్ణు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు అలీం ఖాన్,సుంకె మధు,అప్పాల ఐలయ్య,మురుకుట్ల రాజు, రాజగోపాల్, భూపెల్లి రవితేజ, శివ, బోనగిరి సదాశివ్, సురేష్, సందీప్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి సిఎం సహాయ హస్తం



ప్రజాపక్షం/నెక్కొండ : ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ నాంపెల్లి విజయ శ్రీనివాస్ అన్నారు. గ్రామానికి మంజూరైన సిఎం సహాయనిధి చెక్కులను వారు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పొనకంటి అమృతకు రూ.62,500, వేం సంపత్‌రెడ్డికి రూ.23000, పొనకంటి రమేష్‌కు రూ.21,500, మిరాల రమ్యకు రూ.19000, నేరెళ్లి లక్ష్మీ కి రూ.9వేల చొప్పున మొత్తం ఐదుగురు లబ్దిదారులకు రూ.1.35 లక్షల విలువైన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యం, ఇతర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిరాల శ్రీను, శివాలయ కమిటీ చైర్మన్ సమ్మెట దేవేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు తాళ్లపల్లి సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూరాజు వీరస్వామి, కొక్కరకొండ సురేష్, కొక్కరకొండ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి షాక్

ప్రజాపక్షం/తాడ్వాయి : ములుగు నియోజకవర్గ పరిధిలోని మేడారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మేడారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త గండికోట వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ బడే నాగజ్యోతి, పార్టీ మండల అధ్యక్షుడు దండగల మల్లయ్య సమక్షంలో ఆయన గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, నాయకులు చిడం బాబురావు, సిద్దబోయిన శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎంఓ నాగరాజుకు సన్మానం



ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని మంగళవారం వరంగల్ జిల్లా మార్కెటింగ్ అధికారి(డిఎంఓ) నాగరాజును మార్కెట్ చైర్మన్, సెక్రటరీ కృష్ణ మీనన్ రావు, మార్కెట్ డైరెక్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఎలాంటి పెండింగ్ ఫైల్ ఉండకూడదని అధికారులకు సూచించారు. రైతులకు అందుతున్న సేవలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు కొత్తపల్లి రత్నం, మొహమ్మద్ కలీల్, బొమ్మరబోయిన రమేష్, దొడ్డ విజయ్‌కుమార్, తాళ్లూరి నరసింహస్వామి, పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులు ఫోరం జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ కనకం తిరుపతి



ప్రజాపక్షం/చిట్యాల: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా చిట్యాల మండల కేంద్రానికి చెందిన డాక్టర్ కనకం తిరుపతి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ప్రకటించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో తిరుపతికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి ఆనంద్ మాట్లాడుతూ డాక్టర్ కనక తిరుపతి ఉస్మానియా విశ్వ విద్యాలయంలో విద్యార్థి ఉద్యమ నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. అనంతరం డాక్టర్ కనకం తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేయడంతో పాటు గుర్తింపు కార్డులు చేశారు. తన నియామకానికి సహకరించి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కనకం కుమారస్వామి, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిలివేరు రమేష్, రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనందకు తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

# పాలసీదారులకు మరింత మెరుగైన సేవలు

### చీఫ్ బిజినెస్ మేనేజర్ జె నాగేశ్వరరావు



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : పాలసీదారుల నమ్మకమే ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రధాన బలమని హనుమకొండ బ్రాంచి చీఫ్ బిజినెస్ మేనేజర్ జె నాగేశ్వర్‌రావు అన్నారు. సంస్థ 80వ ఫౌండేషన్ డే వేడుకలను మంగళవారం ములుగు రోడ్డులోని బ్రాంచ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అధికారులు, సిబ్బంది ఇన్సూరెన్స్ అడ్వైజర్లు శుభాకాంక్షలు తెలిపారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎనిమిది దశాబ్దాలుగా పాలసీదారుల విశ్వాసాన్ని కాపాడుకుంటూ సంస్థ సేవలు అందిస్తోందన్నారు. బీమా రంగంలో పోటీ పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ సేవలను మరింత సులభతరం చేస్తున్నామని తెలిపారు. పాలసీదారులకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడంతో పాటు అర్హత కలిగిన క్లెయిమ్‌లను సకాలంలో పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఆరోగ్య బీమా పాలసీదారులకు క్యాష్‌లెస్ సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్ సంతోష్ భార్గవ్ మాట్లాడుతూ 80 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను అధిగమించి సంస్థ పాలసీదారుల విశ్వాసాన్ని పొందిందన్నారు. మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కొత్త సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ భవిష్యత్తులోనూ నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్స్ శ్రీనివాస్, సత్యనారాయణ, భద్రి ప్రసాద్, మదన్, వెంకటేశ్వర్లు, ఆవునూరి కుమారస్వామి, ప్రదీప్, కావ్య, పాల్గొన్నారు.

# గిరిజనుల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం శూన్యం

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి

ప్రజాపక్షం/నల్లబెల్లి : గిరిజనుల ఓట్ల కోసం ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వాటిని పక్కన పెట్టిందని వరంగల్ జిల్లా నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అన్నారు. మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బానోతు సారంగపాణి మాట్లాడుతూ గిరిజన బంధు హామీ ఏమైందని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఎస్టీ సెల్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌తో భారీ నిధులు కేటాయించి విద్యా, ఉపాధి ,రోడ్ల అభివృద్ధి, తాగునీరు ,గురుకుల వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. గిరిజనుల అభివృద్ధికి నిధుల కేటాయించమని గొప్పలు చెప్పుకోవడమే తప్ప ఆచీడుల్లో ఎంత మొత్తం విడుదల చేశారని ,ఎంత ఖర్చు చేశారో గిరిజనులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ జడ్‌పిటిసి బానోతు హరినాథ్ సింగ్ ,బజ్జుతండ సర్పంచు జాటోతు రవి (చిన్న) మేడేపల్లి సర్పంచు అర్రెమ్ సాంబయ్య ,బాదవత్ మంగిలాల్ ,బోడ బోజ్య ,గుగులోతు సారయ్య ,అజ్మీర సామ్య ,గుగులోతు సురేందర్ ,రాము ,లావుడ్యా రమేష్ , గొల్ల నాయక్ ,జీవ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి




ప్రజాపక్షం/గోవిందరావుపేట: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్ఫూర్తితో మరో ఉద్యమాన్ని కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పసర సిపిఎంపార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ కడారి నాగరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు అనంతరం ఈ సభకు సూడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దొరల దోపిడి పీడన కి వ్యతిరేకంగా కొనసాగిందని అన్నారు 1948 నుండి 51 వరకు భారత దేశ చరిత్రలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మరువలేనిదని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ తీగల ఆగిరెడ్డి గొంది రాజేష్ దుగ్గి చిరంజీవి మండల కమిటీ సభ్యులు అంబాల మురళి గుండు రామస్వామి శాఖ కార్యదర్శి పల్లపు రాజు శ్రీరామోజు సువర్ణ బుర్ర శ్రీనివాస్ గౌడ్ రెడ్డి పురుషోత్తం చిన్నపల్లి అశోక్ డాక్టర్ ఐలయ్య కోయల సులోచన నిమ్మకంటి స్రవంతి పంజాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణకు కాంగ్రెస్ మండల అధ్యక్షునికి ఆహ్వానం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో ఈ నెల 26న ఘనంగా నిర్వహించనున్న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ మహోత్సవానికి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ మసూద్‌ను కేసిరెడ్డి గ్రామ రజక సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, నాయకులు మల్లారెడ్డి, రజక సంఘం సభ్యులు ప్రభాకర్, చెన్నయ్య, సోమయ్య, వర్షయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పీఆర్ ఈఈ సురేష్




ప్రజాపక్షం/పాలకుర్తి: ఇటీవల వరంగల్ రూరల్ పంచాయితి రాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన సురేష్ మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు త్వరితగతిన చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు.

## రబ్బీ అసోసియేషన్ చైర్మన్‌గా శ్రీనివాసరావు

ప్రజాపక్షం/పాలకుర్తి: జిల్లా రబ్బీ అసోసియేషన్ నూతన చైర్మన్‌గా మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం ఆ సంఘం అసోసియేషన్ కమిటి సభ్యులు సమావేశం నిర్వహించి నూతన చైర్మన్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రవి, అధ్యక్షుడు గణేష్, ఉపాధ్యక్షుడు సోంమల్లు, ప్రధాన కార్యదర్శి సందీప్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కుమారస్వామి, సంయుక్త కార్యదర్శి సంతోష్, సంయుక్త, కార్యదర్శి సుష్మిత, కోశాధికారి నరేష్, సభ్యులుగా మాధవి, గీత, కుమార్, రఘు, సాయికుమార్, నరేష్, శ్రీకాంత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు. 15నెక్కొండ04పిపాటో ఉంది

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



ప్రజాపక్షం/నెక్కొండ : విఘ్నాలను తొలగించి.. విజయాలను అందించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, పవిత్రమైన వినాయక చవితి సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిరెడ్డి ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదిదేవుడైన గణనాథుని కరుణాకటాక్షాలతో, ప్రతి ఇంటి సుఖశాంతులు, ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని, సకల సంకల్పాలకు విఘ్నాలు తొలగించి, మన అడుగులకు విజయబాటలు వేయాలని, జ్ఞానాన్ని, ధైర్యాన్ని, సత్ప్రవర్తనను ప్రసాదించాలని ఆదిపూజ్యుడైన ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థిద్దామని టిపిసిసిశోభాయమానంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మండల కేంద్రంలో నెలకొల్పిన గణపతి మండపాలకు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ, సిపిఐ, నేతల సందర్శన మొదలయ్యింది.

## ఘనంగా పద్మశాలీల బోనాలు

ప్రజాపక్షం/లింగాలఘణపురం: వినాయక చవితి పురస్కరించుకొని, పద్మశాలీలు పూజలు నిర్వహించి వినాయక చవితి మరుసటి రోజున మండల కేంద్రంలో పద్మశాలీలు అమ్మవారికి మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో డోలు వాయిద్యాలతో బయలుదేరి అమ్మవారికి బోనాలు సమర్పించి, గ్రామంలోని ప్రజలు పిల్లాపాపాలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీలు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో 200 మట్టి విగ్రహాల పంపిణీ

ప్రజాపక్షం/ములుగు: పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని ములుగు లయన్స్ క్లబ్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధులు పిలుపునిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకొని ఇరు సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో సుమారు 200 మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలు నీటిలో ని ఉండదన్నారు. మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ కొండా లయన్ ఆడెపు రాజు( సెక్రటరీ), ఇండియన్ రెడ్‌క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో మంగళవారం చోటు చేసుకుందది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొర్వి రాజ్ కుమార్ (34) వ్యవసాయం చేసుకుంటు కుటుంబాన్ని పోషించుంటున్నాడు.గత కొంత కాలంగ వ్యవసాయానికి చేసిన అప్పులు ఉండటంతో వాటిని ఎలా తీర్చాలని మనస్తాపానికి గురై జీవితంపై విరక్తి చెంది వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు.మృతుడికి కొడుకు (11),కూతురు (12) సంతానం మృతుడి భార్య కొర్వి సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో గణనాథుడికి ఘనంగా పూజలు



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు సాయుధ ధళ కార్యాయం ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథునికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ దంపతులు ,ఆదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి పుష్పాలు, పండ్లు సమర్పించి ప్రత్యేక హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడు శ్రీ గణేశుడు జిల్లా ప్రజలందరికి పోలీసు అధికారులు సిబ్బందికి ఆయురారోగ్యాలు ,సుఖసంతోషాలు, ఆష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వారు చేపట్టే ప్రతి కార్యం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీసులు నిరంతరం ప్రజల రక్షణ కోసం అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని వారి కర్తవ్య నిర్వహణలో ఏలాంటి ఆటంకాలు, విఘ్నాలు, ఎదురుకాకుండా ధైర్యం శక్తి మానసిక ప్రశాంతత ప్రసాదించాలని గణనాథుని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి పోలీసు అధికారి సిబ్బంది కుటుంబాల్లో సుఖసంతోషాలతో పాటు ఆరోగ్యం, శ్రేయస్సు నెలకొనేలా మహాగణపతి ఆశీస్సులు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు పేర్కొన్నారు.

## భక్తుల సౌకర్యానికి ఎన్ఎస్క్వేలైన్ ఏర్పాటు

**ప్రజాపక్షం /పటాన్‌చెరు :** శ్రీగణేశ్ దేవస్థానంలో పార్కింగ్ ,తాగునీటి ,అన్నసంతర్పణ క్యూలైన్ నిర్వహణలో విస్తృత ఏర్పాట్లు ఆర విండ్ ఫార్మార్స్ కంపెనీ సైతం సహకారం భక్తులందరికి సౌకర్యావంతమైన దర్శనం కోసం క్యూలైన్ లను సమర్థవంతంగా ఏర్పాటు చేయడం ప్రారంభింత కార్యక్రమ డిల్లా వరకు విజయవంతంగా సాగోగా దాత దంపతుల దాతృత్వం ప్రజలో ఆదర్శం ,దాత మందూరు నాయసాయి ప్రవీణ్ దంపతులు రూ . 3,80,516 చెక్ అందజేశారు.



# పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..

**ప్రజాపక్షం/రామాయంపేట:** మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మంగళవారం రామాయంపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఒక వైపు పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విద్యా ప్రమాణాలను పరిశీలించిన కలెక్టర్...

**మరోవైపు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ** సర్ 2026 ప్రక్రియను స్వయంగా తనిఖీ చేసి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని అక్కన్నపేట ప్రీ ప్రైమరీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేసి పాఠశాల ఆవరణ, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి పాఠాలు ఎలా బోధిస్తున్నారు..? విద్యార్థులు పాఠాలను ఎంతవరకు అర్థం చేసుకుంటున్నారు..? తరగతి గదిలో విద్యార్థులతో కలిసి కూర్చొని ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని స్వయంగా పరిశీలించారు. పూర్వ ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేయాలని లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) లక్ష్యాలను సాధించడంలో ఉపాధ్యాయులు ముందుండాలని కలెక్టర్ సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయిలో చదవడం, రాయడం అర్థం చేసుకోవడం వంటి నైపుణ్యాలను సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా మండలంలోని జాన్సీలింగాపూర్‌లో కొనసాగుతున్న సర్ 2026 ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. మ్యాపింగ్ కానీ, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటిసులు, హియరింగ్ ప్రక్రియ, ఫారాల స్వీకరణ, ధృవపత్రాల పరిశీలన అప్‌లోడింగ్ ప్రక్రియను స్వయంగా తనిఖీ చేశారు. హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# సమస్యల వలయంలో మనోహరాబాద్



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మండల కేంద్రమైన మనోహరాబాద్ లోని పలు కాలనీలు కనీస అభివృద్ధికి కూడా నోచుకోక తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నాయి. మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు రోడ్లపై రోజుల తరబడి నిలిచిపోతోంది. దీంతో ఆయా ప్రాంతాల్లో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి నెలకొంది. కాలనీల్లో రహదారులు అధ్వానంగా మారడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టకపోవడంతో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోయి పరిసరాలు అధ్వానంగా మారాయి. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పూర్తిస్థాయిలో పరిష్కారం లభించడం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్ల మరమ్మతులు, మురుగు కాలువల నిర్మాణం, పారిశుధ్య పనులు చేపట్టాలని వారు కోరుతున్నారు. కాలనీల అభివృద్ధిపై అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 17న చలో బైరాన్‌పల్లి



**ప్రజాపక్షం/కొండపాక :** వీరభైరాంపల్లి మహాయోధుల సమర నినాదం అదే నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి నాయకత్వం వహించింది కమ్యూనిస్టు పార్టీ ఎర్ర జెండా అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,ఉమ్మడి కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య అన్నారు. సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 17న బైరాన్ పల్లి లో జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కొండపాక మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద కరపత్రం విడుదల చేస్తూ ఈ సందర్భంగా అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ చలో బైరాన్ పల్లి బైక్ ర్యాలీ ప్రారంభానికి మరియు వీర బైరాన్ పల్లిలో జరిగే సభకు ముఖ్య అతిథులుగా బీవీ రాఘవులు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు,చుక్క రాములు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హాజరవుతున్నారు. వెలికట్ట చౌరస్తా నుండి జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.ఉమ్మడి మండలంలోని సిపిఎం పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని 17న జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వెలికట్ట చౌరస్తా నుండి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందని కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, గడ్డమీది ఐలయ్య, గజబింకర్ బాలకిషన్,సీఐటీయూ నాయకులు బర్ల కొమురయ్య, ఆరుట్ల నర్సింలు గజ్జ నర్సింలు, హమాలీలు,స్వచ్ఛ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రంగా మర్పడగ క్షేత్రం



**ప్రజాపక్షం/కొండపాక :** శ్రీవిజయదుర్గాసమేత సంతానమల్లికార్జున స్వామి క్షేత్రం కేంద్రంగా జరుగుతున్న ఆర్షధర్మ పరిరక్షణా కార్యక్రమాల పట్ల కంచికామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారు సంతృప్తిని వ్యక్తం చేసి క్షేత్రనిర్వాహణా కమిటీకి ఆశీస్సులు అందించారు. తమిళనాడు రాష్ట్రం కాంచీపురంలోని మణిమండపంలో చాతుర్మాస దీక్షలో ఉన్న పీఠాధిపతులను క్షేత్ర నిర్వాహకులు హరినాథశర్మ నేతృత్వంలో నిర్వహణా కమిటీ సభ్యులు కంచి శంకరాచార్యులను దర్శించుకున్నారు. క్షేత్ర రజతోత్సవాలలో భాగంగా వచ్చే ఫిబ్రవరి నెల 1, 2, 3 తేదీలలో నిర్వహించనున్న శ్రీవిజయ దుర్గా మహాసామ్రాజ్య పట్టాభిషేకోత్సవ వివరాలను స్వామి వారికి వివరించి ఉత్సవాలలో పాల్గొని ఆశీర్వదించ వలసిందిగా ఆహ్వానించగా స్వామివారు సానుకూలంగా అనుగ్రహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అష్టోత్తరశత కుమారీపూజ, త్రిశత వటుక పూజ గజారోహణ సేవ నిర్వహించాలన్న నిర్ణయాన్ని విని స్వామి వారు ఆశీర్వదించారు. గోసంరక్షణతో పాటు గజ సంరక్షణ కూడా చేయవలసిన ఆవశ్యకతను కమిటీ సభ్యులకు వివరించారు. స్వామి వారి ఆదేశం మేరకు కమిటీ సభ్యులు కాంచీపురంలోని గజశాలను సందర్శించి గజసంరక్షణ గురించి తెలుసుకున్నారు. అనంతరం శంకరవిజయేంద్ర సరస్వతీ స్వామి వారు మహాసామ్రాజ్య పట్టాభిషేకంలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి తగు సూచనలు చేశారు. క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులతో పాటు గ్రామ సర్పంచ్ ఆకారం బాలరాజు, మోహనకృష్ణశర్మ, రాజేంద్రప్రసాద్, సత్యం, తిరుపతిరెడ్డి తదితరులు కంచి పర్యటన బృందంలో ఉన్నారు.

## పంచాయతీ ఇంజనీర్ కార్యాలయంలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** భారత ప్రముఖ ఇంజనీర్ భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్రను గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అందిస్తున్న సేవలను అధికారులు గుర్తు చేశారు.

## గణనాథుడి సేవలో మాద్రి పృథ్వీరాజ్



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు జీపి కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఎండిఆర్ ఫౌండేషన్‌కో ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ హనుమాన్ వ్యాయామశాల అంబేద్కర్ కాలనీ వెంకటేశ్వర కాలనీ జీపి కాలనీ ర,రామ్ మందిర్ రోడ్డు, చైతన్య నగర్, అంబేద్కర్ యూత చాకలిబస్తీ ,వడ్డెర సంఘం, గొల్లబస్తీ, శివాలయం ప్రభు మందిర్, బందల గూడ, ఒరిస్సా, టీం ఏకే ఈవెంట్స్ గొనెమ్మ, బస్తీ ముదిరాజ్, బస్తీ, మంజీరా క్యాంపస్ ,నర్రబస్తీ, కమ్మరి బస్తి గణనాథ మండలపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



**ప్రజాపక్షం /చౌటకూర్ :** వినాయక చవితి సందర్భంగా మండలంలోని వివిధ ప్రాంతాలలో మండపాలు ఏర్పాటు చేసి గణపతి విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో ప్రతిష్ఠించి పూజలు నిర్వహించి తద్వారా వినాయక చవితి రోజున గణపతిని భక్తిశ్రద్ధలతో పూజించడం వల్ల విఘ్నాలు తొలగి శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం ఈ సారి ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని ఇప్పటికైనా వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని గణనాథునికి పూజలు చేశారు. ఇందులో బాగంగా మండల ప్రజలు యువకులు , ప్రజలు పూజలు గణనాధుని ఆశీస్సులు పొందారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి పుష్పాలు సమర్పించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలతోపాటు ఆయురారోగ్యాలు ,శాంతి సౌభాగ్యం నెలకొనాలని కోరారు. వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పర్యావరణ పరిరక్షణలో బాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి, చింత సాయినాథ్, కొండల్‌రెడ్డి,విఠల్, జీవి శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి ,అంజనేయులు, శ్రవణ్‌రెడ్డి, హరిప్రసాద్ ,రవి అఖిల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, క్యాంపు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేగోడు పాఠశాలలో చోరీ క్వింటాల్ బియ్యం మాయం

ప్రజాపక్షం/రేగోడు: వరుసగా మూడు రోజులు సెలవు ఉండడంతో పాఠశాల గదికి తాళం పగలగొట్టి బియ్యం అపహరించిన సంఘటన రేగోడులో సోమవారం బయటప డింది. రేగోడు ప్రాథమిక పాఠశాలలో ఈనెల 11న బియ్యం స్టాక్ ఉండగా సోమ వారం బియ్యం స్టాక్ లో తక్కువగా ఉండ డంతో క్వింటాల్ బియ్యం అపహరణకు గురైనట్లు గుర్తించారు పాఠశాల గది తాళం పాలుగొట్టి ఉండడంతో చోరీ జరిగిందని గుర్తించిన ఇన్చార్జి హెచ్ఎం ప్రవంతి పోలీ సులకు, ఎంఈఓ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లకు ఫిర్యాదు చేశారు. ఎంఈఓ గుర్నాథ్ చోరీ వివరాల్లో పరిశీలించారు.

# రైస్‌మిల్లులో విజిలెన్స్ అధికారుల దాడులు..



ప్రజాపక్షం/శివ్వంపేట: శివ్వంపేట మండలం గూడురు శివారులోని ఓంసాయి వెంకటరమణ రైస్‌మిల్లులో మంగళవారం హైదరాబాద్‌కు చెందిన విజిలెన్స్ అధికా రులు సోదాలు చేశారు. ఈ సందర్భంగా తని ఖీలలో భాగంగా 20222023 రబీ సీజన్‌కు సంబంధించి 6026 బస్తాల ధాన్యం తక్కు వగా ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు జిల్లా సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ తాటి నర్సింలు తెలిపారు. దీనికి సంబంధించి ప్రభుత్వానికి రూ. 52లక్షల91వేల 606 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

## గులాబి పురుగుకు లింగాకర్షణ బుట్టలతో చెక్



ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట: పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగు నియంత్రణకు లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు. ధూళిమిట్ట మండలంలోని కొండాపూర్ రైతు వేదికలో మారి సంస్థ ఆధ్వ ర్యంలో, ఎల్డీసీ సహకారంతో 150 మంది రైతులకు ఒక్కొక్కరికి 10 చొప్పున 1500 బుట్టలు అందజేశారు. ఉత్పత్తి ముందుగానే గుర్తించేందుకు ఇవి ఉపయోగపడతాయని ఎల్డీసీ ప్రతినిధి కార్తిక్ తెలిపారు.

## పర్యావరణహితం.. పిండితో గణపతి విగ్రహం

ప్రజాపక్షం/శివ్వంపేట : రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాలు పర్యావ రణాన్ని కలుషితం చేస్తున్నాయని ఓ చిన్నారి వినాయక చవితి సందర్భంగా వినూత్నంగా ఆలోచించింది. సోమవారం గోధుమపిం డితో వినాయకుడి ప్రతిమను తయారు చేసి పూజించింది. మెదక్ జిల్లా నర్సాపూర్(రా వెల్లి) ఎంజేపీ గురుకుల పాఠశాలలో చదవు తున్న విద్యార్థిని శివ్వంపేట మండల కేంద్రా నికి చెందిన రాజిపేట ఆరాధ్య వినూత్న ఆలో చనతో గోధుమపిండితో వినాయకుడి ప్రతి మతో పాటు ఎలుకను కూడా తయారు చేసి పూజించింది.

# గ్రామ ఐక్యతకు ఏక వినాయకుడు నిదర్శనం

ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట నియోజకవర్గం లో గ్రామం లో పట్టణం లోని వార్డ్ లలో ఒక వినాయకుడు మట్టి వినాయకుడి ప్రతిష్ట చేయండి నా వంతు సహాయం గా పర్మినెంట్ షెడ్ కు సహకారం అందిస్తానని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట రూరల్ మండలం బంద చెర్ల పల్లి గ్రామం లో శాశ్వత గణపతి మండపం కు తన వంతు గా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామ, వార్డ్ ఐక్యత కు ఏక వినా యకుడు నిదర్శనమని, మట్టి వినాయకుడు శ్రేష్టమని చెప్పారు.. పర్యావరణ పరిరక్షణ ప్రజల ఆరోగ్య రక్షణ కు మట్టి వినాయకుడు ఎంతో శ్రేయస్కరమని చెప్పారు.. పూజ ఎంత ముఖ్యమో... పర్యావరణ పరిరక్షణ అంతే ముఖ్య మని చెప్పారు.. గ్రామాల్లో పట్టణం లో యువత ఐక్యత తో నిలవాలని గ్రామాన్ని ఆదర్శం గా నిలపాలన్నారు.. గ్రామాల్లో పట్టణం లోని వార్డ్ ల్లో ఏక వినాయకుడు, మట్టి



వినాయకుడు పెట్టాలని నా వంతుగా శాశ్వత గణపతి మండపానికి సహాయం అందిస్తానని తెలిపారు.

**కృతజ్ఞతలు తెలిపిన గ్రామ యువత, గ్రామ ప్రజలు.**

శాశ్వత గణపతి మండపానికి సహకారం అందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కి గ్రామ యువత, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.. గ్రామ ఐక్యత కు, యువత ఐక్యత కు మా గ్రామం ఎప్పుడు ఆదర్శం గా ఉంటుందని హరీష్ రావు గారి సూచనకె మేము అందరం కలసికట్టుగా గ్రామ అభివృద్ధి కి, ఇతర కార్యక్రమాలకు కృషి చేస్తామని వారు చెప్పారు.

# క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం

ప్రజాపక్షం/పాపన్నపేట : క్రీడలు మానసిక శారీరక ఉల్లా సానికి ఎంతగానో తోడ్పడతాయని పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మూడు రోజులపాటు జరగనున్న ఎస్‌జీఎఫ్ క్రీడలు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. వీటిని స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, తహ సిల్దార్ సతీష్ ఎంపీడీవో విష్ణు, మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డిలు క్రీడలు ప్రారంభించారు. కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలు జరగనున్నాయి. మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొ నగా పాపన్నపేటకు చెందిన అడ్వకేట్ స్వర్గీయ చింతల వెంకటేశం సతీమణి బహుమతులు బహూకరించారు. క్రీడా కారులకు అవసరమైన ఇతర సామాగ్రిని మల్లంపేట గ్రామా నికి చెందిన సాయినాథ్ రావు అందజేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ప్రసాద్ తో పాటు ఉపాధ్యాయులు అంజా గౌడ్, నాగరాజ్ మాజీ ఉప సర్పంచ్ కలీం తదితరులు పాల్గొన్నారు.


# ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ



ప్రజాపక్షం/మనోహరాబాద్ : ఆపదలో ఉన్న పేద కుటుం బాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని కల్లకల్ గ్రామ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్ అన్నారు. మనోహ రాబాద్ మండలంలోని కల్లకల్ గ్రామానికి చెందిన చీర్ల బిక్ష పతి, వడ్ల ఈశ్వరయ్య కొంతకాలం క్రితం అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్సకు అయిన ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసు కున్నారు. మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు సహకారంతో వారి దరఖాస్తులు మంజూరు కావడంతో ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని విడుదల చేసింది.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళ వారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజే శారు. చీర్ల బిక్షపతికి రూ.60 వేల విలువైన చెక్కు,వడ్ల ఈశ్వరయ్యకు రూ.22 వేల విలువైన చెక్కును అందించారు. ఇద్దరు లబ్ధిదారులకు కలిపి మొత్తం రూ.82 వేల ఆర్థిక సహాయం అందింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

# సంస్థాన్ ధీశుల బురుజు కోట ను శుభ్రపరచిన యువత

ప్రజాపక్షం/పాపన్నపేట : చారిత్రక కట్ట డాలు, నిర్వీర్యం అవుతున్న నేపథ్యంలో భావితరాలకు పురాతన కట్టడాలను అందించే లక్ష్యంగా యువకులు ముంద డుగు వేశారు. పిచ్చి మొక్కలతో నిండి ఉన్న బురుజును శుభ్రపరిచి చారిత్రక కట్టడాలకు యువత ఊపిరి పోశారు. కాలం కొట్టిన దెబ్బలకు శిథిలావస్థకు చేరుతున్న చారిత్రక బురుజును తమ సొంత ఇంటిలా భావించి శుభ్రం చేశారు. చరిత్రను పుస్తకాల్లో చదవడం మాత్రమే కాదు. దాన్ని కాపాడుకోవా ల్సిన బాధ్యత కూడా మనదేనని చాటి చెప్పారు.



**ప్రతిఫలం ఆశించకుండా... పరిశుభ్రత**

రాణి శంకరమ్మ యూత్ అసోసియేషన్‌కు చెందిన యువ కులు పాపన్నపేట నడి చౌరస్తాలో ఉన్న బురుజు సమీ పంలో ప్రతి ఏటా వినాయకుని ప్రతిష్టిస్తారు. అక్కడ పిచ్చి మొక్కలతో నిండి ఉన్న బురుజును చూసి స్వచ్ఛందంగా ముందుకొచ్చి బురుజు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచె దారం. ఏళ్ల తరబడి పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. ఎవరూ చెప్పకపోయినా, ఎలాంటి ప్రతిఫలంఆశించకపోయినా, తమ ప్రాంత చారిత్రక ఆనవాళ్లను కాపాడాలనే సంకల్పంతో శ్రమించి శుభ్రపరిచారు.

**రాయ్ బగన్ (ఆడ సింహం) బిరుదు గల రాణి శంకరమ్మ**

నిజాం పరిపాలన కాలం నాటి హైదరాబాద్ రాజ్యంలో 14 ప్రముఖ సంస్థానాలలో పాపన్నపేట సంస్థానం ఒకటి, ఈ సంస్థానం పరిధిలో మెదక్ జిల్లా ఉండేది. రాణి శంకరమ్మ అత్యంత ధైర్యశాలి. యుద్ధ నైపుణ్యానికి, మెచ్చి నిజాం ప్రభువు ఆమెకు రాయ్ బ గాన్ (ఆడ సింహం) బిరుదు ప్రసాదించారు. ఈ పాపన్నపేట పరిపాలన దక్షతకు ఏర్పాటు చేసుకున్న బురుజులు ప్రస్తుతం శిథిలావస్థకు చేర డంతో చారిత్రక కట్టడాలను కాపాడుకునే లక్ష్యంతో యువత ముందుకు వచ్చి శుభ్రపరచి, పరిరక్షించడంతో శభాష్ అనిపించుకున్నారు.

# ఎనభై వసంతాల ఉత్సవాలను విజయవంతం చేయండి

ప్రజాపక్షం / మెదక్ : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలం గాణ ఎనభై వసంతాల వైభవోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్ పిలుపుని చ్చారు. సెప్టెంబర్ 27న హైదరాబాద్ నాగోల్‌లోని శుభం కన్వెన్షన్‌లో నిర్వహించనున్న ఉత్సవాల పోస్టర్‌ను మెదక్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగ ళవారం రాజగోపాల్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో హక్కులు కోల్పోయిన ఉపాధ్యాయులు సంఘటితమై స్వతంత్ర ఉపాధ్యాయ సంఘానికి నాంది పలికారన్నారు. ఎనిమిది దశాబ్దాలుగా సంఘం సాగించిన మహాప్రస్థా



నాన్ని స్మరించుకుని, మహానాయకుల స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ శంకర్‌తో పాటు సంఘం నాయకులు నర్సింగ రావు, భూపతిగౌడ్, శ్రీనివాస్, సత్యనారాయణ, బాలకృష్ణ, దిలీప్‌కుమార్, రత్నాకర్, వెంకటేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా వినాయక చవితి పండగ ఉత్సవాలు



ప్రజాపక్షం/అల్లాదుర్గం : హిందూ సాంప్రదాయ సంస్కృతిలో భాగంగా ఏ వ్రతం చేసిన ఏ పూజ చేసిన మొట్ట మొదలు పూజించేది వినాయ కుడికే ఆలాంటి వినాయకుని పండగ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో వినాయక చవితి పండగ ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించుకు న్నారు. ప్రతి గ్రామంలో గణనాథుని మంటపాలు విద్యుత్ దీప కాంతులతో ఏర్పాటు చేసి పిల్లలు పెద్దలు భక్తి శ్రద్ధలతో గణనాథుని విగ్రహాలు ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించి పిండి వంటలతో చేసిన నైవేద్యాలు సమర్పించి వారి వారి మొక్కులు చెల్లించుకున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన బొమ్మెన లక్ష్మి ఇటీవల అనారోగ్య కార ణంతో మరణించారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ గారికి తెలియజేయగా అయన గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం, ముత్యం రెడ్డి, రామ్ రెడ్డి, నారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ బిక్ష పతి, మాజీ ఉపసర్పంచ్ రమేష్, స్వామి, మల్లేష్, నర్సింలు, బాల చందర్, యాదగిరి, భాస్కర్, ఎల్లయ్య, సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మా బొరుసు ఆడుతున్న ఏడుగురు అరెస్ట్



ప్రజాపక్షం/పాప–న్నపేట : మాసాయి పేట్ మండలం హక్కింపేట గ్రామ పరిధిలోని హక్కిం పేట డ్యామ్ సమీ పంలో బొమ్మా బొరుసు ఆడుతున్న ఏడుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీ సులు అరెస్ట్ చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీ ఎస్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించి జూదం ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో దేవసోత్ దశరథ్, మల్లారెడ్డి నవీన్‌రెడ్డి, ఎండీ హుస్సేన్, దొడ్ల వినోద్, మల్లబోయిన గణేష్, పాశం మాణిక్‌రెడ్డి, గాండ్ల రాజు ఉన్నారు. వారి నుంచి రూ.24,510 నగదు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో జూదం, బొమ్మా బొరుసు, బెట్టింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమం



ప్రజాపక్షం/కొండపాక : కుకు నూరు పల్లి మండలం మేదిని పూర్ రైతు వేదికలో గజ్వేల్ డివిజన్ వ్యవసాయ అధికారి బాబు నాయక్ కుకునూరు పల్లి మండల వ్యవసాయ అధికారి గోవిందరాజ్ ఆధ్వర్యంలో నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియా వివిధ పంటలలో వాడే విధానంపై రైతులకు వివ రించారు. సాధారణ యూరియా తో పోలిస్తే నానో యూరియా స్ప్రే చేయడం ద్వారా ఆకులపై పడి నత్రజని మొక్కలకు నేరుగా అందు తుంది. యూరియా బ్యాగుల రవాణా ఖర్చులు కూడా చాలావరకు తగ్గుతాయి నేల, నీరు కలుషితం కాకుండా తోడ్పడుతుంది పర్యావర ణాన్ని రక్షిస్తుంది. సాధారణంగా వాడే యూరియాలో వినియోగ సామర్థ్యం 30 నుంచి 40 మాత్రమే ఉండగా నానో యూరియా వాడ కంతో యూరియా సామర్థ్యం 80 నుంచి 85 వరకు ఉంటుంది. రైతులు నానో యూరియా డ్రోన్ తో కూడా పంటలకు స్ప్రే చేసుకో వచ్చు ఒక లీటర్ నానో యూరియా ఒక ఎకరానికి సరిపోతుంది.

